## రాజీవ్ యువ వికాస్ పథకానికి 14లోపు

# దరఖాస్తు చేసుకోవాలి

◆ మున్సిపాలిటీలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు:కమిషనర్ యూసుఫ్




**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 4:-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకం- 2025 మార్చి 15న ప్రారంభించారనీ పథకం కొరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఇబిసి, ఇడబ్ల్యూఎస్ కేటగిరీలకు చెందిన యువతీ యువకులు ఈ నెల 14లోపు దరఖాస్తు చేసుకోవాలని మిర్యాలగూడ మునిసిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్ కోరారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో పథకంకు దరఖాస్తు చేసుకునే వారికి హెల్ప్ డెస్క్ ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సంవత్సరానికి 1.50 లక్షల లోపు ఆదాయమున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. రేషన్ కార్డున్నవారు ఆదాయ సర్టిఫికెట్ సమర్పించవలసిన అవసరం లేదన్నారు. రేషన్ కార్డు లేని వారు మాత్రం ఆదాయం సర్టిఫికెట్ సమర్పించాలన్నారు. దరఖాస్తుదారులు వ్యవసాయేతర పథకాలకు 21 సంవత్సరం నుండి 55 సంవత్సరాల లోపు వయస్సు ఉండాలని, వ్యవసాయ సంబంధిత పథకములకు 21 సంవత్సరం నుండి 60 సంవత్సరాల వయస్సు ఉండవలెనన్నారు.పి రూ. 50 వేల లోపు రుణం 100 శాతం రాయితీ,రూ. 1 లక్ష లోపు రుణం - 90 శాతం రాయితీ 10శాతం బ్యాంకు రుణం. రూ.1 లక్ష నుండి 2 లక్షల లోపు రుణం 80 శాతం రాయితీ, 20శాతం బ్యాంకు రుణం,రూ.2 లక్షల నుండి 4 లక్షలపి రుణం, 70 శాతం రాయితీ 30శాతం బ్యాంకు రుణం దరఖాస్తు ఓబిఎంఎంఎస్ (ఆన్లైన్ బెనిఫిసరీ అండ్ మానిటరింగ్ సిస్టం)వెబ్ పోర్టల్ ద్వారా చేసుకోవచ్చున్నారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఆన్లైన్ దరఖాస్తును డాక్యుమెంట్లతో మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలనపి హెల్ప్ డెస్క్, సేవా కేంద్రంలో సమర్పించాలన్నారు. కొత్తగా దరఖాస్తు చేయదలుచుకున్న వారు మున్సిపల్ కార్యాలయంలోని ప్రజాపాలన సేవ కేంద్రంలో డాక్యుమెంట్లు తెచ్చుకుని దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.


ఆన్లైన్లో దరఖాస్తులు సమర్పించుటకు ఈ నెల 14వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.దరఖాస్తు చేసుకునేందుకు ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయం సర్టిఫికేట్, రాష్ట్రం ఏర్పడిన తర్వాత జారీ చేసిన కులం సర్టిఫికేట్, ట్రాన్స్పోర్టేషన్ కొరకు పర్మినెంట్ డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాల కొరకు పట్టాదార్ పాస్ పుస్తకం, వికలాంగుల కొరకు సదరన్ సర్టిఫికెట్, పాస్పోర్టు సైజు ఫోటోలు, డాక్యుమెంట్లు సమర్పించాలని కోరారు. కార్యక్రమంలో డిఇఇ వెంకన్న, మెప్మా టీఎంసి పి.బక్కయ్య ఉన్నారు.

## చేనేత కార్మికులకు రెండు లక్షల

# రుణాలను మాఫీ చేయాలి







నవభూమి
నల్లగొండ
అనుబంధం
05 ఏప్రిల్,2025 శనివారం పేజీలు:4
www.epaper.navabhoomi.in

## రైతులు నూతన సాంకేతిక

# పద్దతులు పాటించాలి




**గరిడేపల్లి నవభూమి** కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లిలో శుక్రవారం నాడు అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు, స్పెషల్ ప్రాజెక్ట్ కింద రైతు సద్దస్సు ఏర్పాటు చేసినట్టు కేవీకే ఇంఛార్జి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శ్రీ.డి.నరేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. షేక్ ఎన్ మీరా, డైరెక్టర్, ఐసిఏఆర్- అటరీ, హైదరాబాద్ వారు ముఖ్య అతిథిగా పాల్గొనారు. తదుపరి వారు మాట్లాడుతూ భూమి ఆరోగ్యం కాపాడుకోవడం మన అందరి బాధ్యత సాగు ఖర్చులను తగ్గించడానికి రైతులు నూతన సాంకేతిక పద్దతలు అనుసరిచాలి అని అన్నారు. అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చెయ్యడం ద్వారా రైతులు ఎక్కువ ఆదాయం లబిస్తుందని వివరించారు. రైతుల ఉత్పుతులు స్థానిక మార్కెట్లలో విక్రయించే బదులు వారి స్వంత ఉత్పత్తులను FPO ద్వారా ఎగుమతి చేయాలని అన్నారు. అలాగే చిరు ధాన్యాలతో విలువ ఆదారిత ఉత్పత్తులు మరియు పెరటి కోళ్ళ పెంపకం ద్వారా గ్రామీణ మహిళలు ఉపాధి పొందవచ్చునని పేర్కొనారు. ఈ కార్యక్రమంలో డాఎం యం.స్నేహలత SAIRDKVK సెక్రటరీ వారు పాల్గొని కే.వీ.కే శాస్త్రవేత్తలు రైతుల కోసం చేసే శిక్షణ కార్యక్రమాల గురించి విచ్చేసిన రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ. జి. శ్రీదర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అదికారి- సూర్యపేట గౌరవ అతిదీ గా పాల్గొని వాతావరణ మార్పుల వల్ల ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించడానికి వాతావరణాన్ని తట్టుకునే పంటల వైపు రైతులు మల్లాల్లి అని అన్నారు. చివరగా గడ్డిపల్లి కే.వి.కే శాస్త్రవేత్తలు తయారుచేసిన అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు కరదీపకలు విడుదల చేశారు.

నేరుగా విత్తే వరి సాగు(DSR), SCSP మరియు TSP ప్రాజెక్ట్ కింద కొంత మంది రైతులకు కావలసిన డ్రమ్ సీడెర్లూ, బ్యాటరీ స్ప్రేయర్లు మరియు వర్మి బెడ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కే.వి.కే శాస్త్రవేత్తలు సిహెచ్. నరేశ్, ఏ.కిరణ్, డా. టి. మాధురి, డి. ఆదర్శ్, ఎన్. సుగంది, ఏ.నరేశ్, ఎం. సైదులు, బి.ఉపేందర్ 10 మండలాల నుంచి 378 మంది రైతులు పాల్గొనారు.

## పిన్న వయస్సులో తొలి ప్రయత్నంలో గ్రూప్ ఒన్

# అధికారిగా సాధించిన యువ విద్యార్థిని



# గరిడేపల్లి ఎంపీడీవోకి జిపి కార్మికులు సమ్మె నోటీసు



**గరిడేపల్లి నవభూమి:** కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు మాట్లాడుతూ ట్రెజరీలో నిలిచిన 2024 జులై డిసెంబర్ వరకు ఆరు నెలల వేతన బకాయిలు విడుదల చేయాలని ముఖ్యమంత్రి ప్రకటించినట్లుగా గ్రీన్ ఛానల్ ద్వారా 2025 జనవరి నుండి వేతనాలు చెల్లించాలని జీవో నెంబర్ 51ని సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని రెండవ పి ఆర్ సి ని వర్తింపచే సి ప్రస్తుత తం ఇస్తున్న వేతనాలను 18 వేలకు పెంచాలని 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ ఈనెల 19 వరకు పరిష్కారం చూపాలని లేనియెడల ఏరోజైనా రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు వెళ్తున్నట్లు యాకోబు తెలిపారు పంచాయతీ కార్మికుల పరిష్కారానికి ముఖ్యమంత్రి స్పందించాలని వేతనాలు చెల్లింపులు జరుగు జాప్యానికి శాస్త్ర పరిష్కారం చూడాలని యాకోబు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిపి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కొండ సైదులు బాలకృష్ణ వీరస్వామి వరప్రసాద్ మామిడి గోపి

# పోటీ పరీక్షలలో సత్తా చాటుతున్న అన్నదమ్ములు



**కోదాడ ఏప్రిల్ 4(నవభూమి ప్రతినిధి)** కోదాడ తేజ టాలెంట్ స్కూల్ లో చదువుతున్న అన్నదమ్ములు పోటీ పరీక్షలలో సత్తాచాటుతున్నారు. గురువారం పాఠశాల వార్షికోత్సవ సందర్భంగా సత్య నందన సాయి, సాయి కార్తికేయ అన్నదమ్ముల కి బహుమతులు ప్రధానం చేశారు. 6 వ తరగతి చదువుతున్న సత్య నందన సాయి ఏఐఎంఎస్ టాలెంట్ ఎగ్జామ్ లో ఆల్ ఇండియా స్థాయిలో 9 వ ర్యాంక్, కెన్నెడీ ఒలింపియాడ్ లో రాష్ట్ర స్థాయిలో 2 వ ర్యాంక్, రామానుజన్ మ్యాథ్స్ ఒలింపియాడ్ లో రాష్ట్ర స్థాయిలో 2 వ ర్యాంక్ సాధించారు. అలాగే 3 వ తరగతి చదువుతున్న అతని సోదరుడు సాయి కార్తికేయ ఐఎంఓ లో రాష్ట్ర స్థాయిలో 20 వ ర్యాంక్, కెన్నెడీ మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో మొదటి ర్యాంక్ సాధించారు. పలువురు అధ్యాపకులు విద్యార్థులు అభినందించారు.

# చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

### కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి

**కోదాడ ఏప్రిల్ 4 (నవభూమి ప్రతినిధి)** వేసవికాలం దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైటెక్ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు ట్రస్టు సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్య అవసరాల కోసం గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుండి ప్రజలు, బాటసారులతో నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో నేటి నుండి వేసవి కాలం పూర్తయ్యేంతవరకు తాగునీరు పంపిణీ చేయడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు, కిట్స్ మహిళా కళాశాల చైర్మన్ నీల సత్యనారాయణ, ట్రస్టు ప్రధాన కార్యదర్శి చారుగండ్ల రాజశేఖర్, కార్యనిర్వాహక అధ్యక్షులు ఓరుగంటి కిట్టు, ఉపాధ్యక్షులు యధా సుధాకర్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వేంపాటి వెంకటేశ్వరరావు, యాదా శ్రీనివాస్, పందిరి సత్యనారాయణ, ప్రకాష్ రావు, ఓరుగంటి ప్రభాకర్, రాయపూడి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా భక్తాంజనేయ స్వామి

# దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపన

◆ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 04** మండలంలోని భీమనపల్లి గ్రామంలో శుక్రవారం భక్తాంజనేయ స్వామి దేవాలయ విగ్రహ మండలంలోని భీమనపల్లి గ్రామంలో శుక్రవారం భక్తాంజనేయ స్వామి దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం అన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యంత్ర ప్రతిష్టాపన నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన కలశ ప్రతిష్టాపన కార్యక్రమాలను వేద బ్రాహ్మణ మంత్రచారుల మధ్య ఘనంగా నిర్వహించారు అనంతరం పూర్ణాహుతి మంగళహారతి మంత్రపుష్ప కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనని ఆలయ చైర్మన్ అని రెడ్డి జగన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భక్తులందరికీ పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ జడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పార్టీ సుధాకర్ రెడ్డి, నాయకులు బత్తుల శ్రీశైలం గౌడ్, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు కలుకూరి పాండు, ప్రధాన కార్యదర్శి బురుగు భానుచందర్, కోశాధికారి సిలివేరు నరసింహ, కార్యవర్గ సభ్యులు బద్దం లక్ష్మారెడ్డి సింగం సాయిలు జమ్ముల జంగారెడ్డి గంగాదేవి రాజు కంటే లింగస్వామి ఎడమ చంద్రభాష్ రెడ్డి కొమ్ము శీను తిమ్మగల రవి తో పాటు మాజీ సర్పంచులు యాట కైలాసం ,కంటే రాములు, నాయకులు కందడి సత్తిరెడ్డి, మరి రాజారెడ్డి, ఆదిమూలం శ్రీనివాస్, రఘు మా రెడ్డి, చిలువేరు శేఖర్, తదితరులు ఉన్నారు.





## చేనేత కార్మికులకు రెండు లక్షల

# రుణాలను మాఫీ చేయాలి

◆ మాజీ టూరిజం శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్

◆ మగ్గం నేస్తున్న మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 04** రైతులకు ప్రకటించిన మాదిరిగానే చేనేత కార్మికులకు రెండు లక్షల రుణమాఫీని వెంటనే అందించాలని మాజీ టూరిజం శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. పురపాలక కేంద్రంలో శుక్రవారం చేనేత కార్మికుల గృహాలను సందర్శించారు. ఈ సందర్భంగా కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఇలాగే గత ప్రభుత్వం ఈ ప్రభుత్వం అందిస్తున్న తీరుపై ఆయన వారిని వారిని అడిగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణలో పూర్తిస్థాయిలో చేతివృత్తులను నిర్వీర్య పరుస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులకు మూల పై రావాల్సిన సబ్సిడీ పూర్తిగా తొలగించడంతోపాటు, ముదిరాజులకు చాప పిల్లలు అందించడం లేదని ఆయన అన్నారు .అంతేకాక గీత కార్మికులకు ప్రమాదం సబ్సిడీ పది లక్షల రూపాయలు ఇస్తానని చెప్పి ఇంతవరకు ఈ ఒక్క హామీ అమలు చేయకపోవడంతో పాటు ఉన్న పథకాలను తొలగిస్తూ తెలంగాణ ప్రజానీకాన్ని పూర్తిగా ఇబ్బంది పెడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. కాగా చేనేత కార్మికుల ప్రకటించిన నేతన్న వెంటనే అమలుపరి విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు సంక్షోభంలో కూరుకుపోతున్న చేనేత పరిశ్రమను వెంటనే ఆదుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో వారితోపాటు తెలంగాణ మాజీ గీతా కార్మిక పారిశ్రామిక సంఘ చైర్మన్ పల్లె రవికుమార్, పట్టణ మాజీ వైస్ చైర్మన్ బత్క లింగస్వామి యాదవ్,పట్టణ మండల ప్రధాన కార్యదర్శిలు గునిగంటిమల్లేష్ గౌడ్, చిలువేరా బాల నరసింహ, యువజన నాయకులు చింతకింది కిరణ్, శీతాశ్రవ ణ్, తదితరులు ఉన్నారు.







## ఘనంగా ఏక్ భారత్... శ్రేష్ఠ భారత్ కార్యక్రమాలు





**పెన్‌పహాడ్, ఏప్రిల్ 4(నవభూమి)** పెన్‌పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ అనే కార్యక్రమం పెన్ పహాడ్ ఎంఈఓ స్థానిక ప్రధానోపాధ్యాయులు నకిరేకంటి రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంఈఓ నకిరేకంటి రవి మాట్లాడుతూ భారతదేశ విభిన్న ధర్మాలకు, మతాలకు, జాతులకు వారి వారి సంప్రదాయాన్ని స్వేచ్ఛగా నిర్వహించుకునే భిన్నత్వంలో ఏకత్వం పాటించే దేశం అని ఈ సందర్భంగా తెలిపారు. హర్యానా భాష సంబంధించిన హిందీ భాషలో ఉపన్యాసం అద్భుతంగా ప్రసంగించారు విద్యార్థులు. హిందీ దేశభక్తి గీతాలు విద్యార్థులు ఆలపించారు. తదుపరి తెలంగాణ పంజాబ్ రాష్ట్ర ప్రజల విభిన్న సంస్కృతులను చిత్ర ప్రదర్శన ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయుడు జి ఆనంద్ భాస్కర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు స్విత, లహరి, హనీ, అను, లిఖిత, పవిత్ర, తన, ఆయేషా తదితరులు పాల్గొన్నారు.

## కెఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను
# మినీ యూనివర్సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి

### ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి



**కోదాడ ఏప్రిల్ 4 (నవభూమి ప్రతినిధి)** కోదాడ కె ఆర్ ఆర్ అటానమస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మినీ యూనివర్సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం కె ఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం (స్పోర్ట్స్ డే) నిర్వహించిన సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కొండపల్లి రాఘవమ్మ రంగారావు కోదాడ ప్రాంత విద్యాభివృద్ధి కోసం 55 ఎకరాలు దానం ఇవ్వడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. వారి ఆశయం కలలు నెరవేర్చే విధంగా కేఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతామని పిలుపునిచ్చారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించే కొత్త కోర్సులు పీజీ కోర్సులు మంజూరు చేయడంతో పాటు కళాశాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానన్నారు. కళాశాల విద్యార్థులను చూస్తుంటే ఆర్కిటెక్ ఇంజనీర్ గా చదివిన రోజులు గుర్తుకొస్తున్నాయని అన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్తో పెడదారిన పడుతున్న పరిస్థితులు ఉన్నాయని వాటి నుంచి బయటపడి మంచి పుస్తకాలను చదివి గొప్పగా రాణించి కళాశాలకు తల్లిదండ్రులకు కోదాడ ప్రాంతానికి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు విద్యతోపాటు సామాజిక సేవ అలవర్చుకోవాలన్నారు. కళాశాలకు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు . కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హడస రాణి మేడం కళాశాల అభివృద్ధి నివేదిక చదివి వినిపించి మాట్లాడుతూ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నత హోదాలో ఉన్నారని అందరూ కళాశాల అభివృద్ధి కోసం కృషిచేసి నాటి పూర్వ వైభవ్ కళాశాలకు తేవాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ సబ్జెక్టులలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బంగారు పతకాలు, క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ సుధీర్, కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్స్ డాక్టర్ అందే సత్యం, అరవపల్లి శంకర్, మంత్రి ప్రగడ శ్రీధర్, రిటైర్డ్ టీచర్ ఎం రామారావు, అధ్యాపక బృందం బి సైదిరెడ్డి, డాక్టర్ నిర్మల కుమారి, శ్రీలత, నాగిరెడ్డి, ఫ్రాన్సిస్ యాకోబ్, వివిరెడ్డి, జి సైదులు, ఎస్ఎం రఫీ, పల్లపాటి సైదులు, టి రాజు,కే సైదులు, ఆకుల రాజు, సైదమ్మ, సుమలత, జి ఎల్ ఎన్ రెడ్డి, విజయకర్ మల్లయ్య, శ్రీలక్ష్మి, సూపరిండెంట్ యాదమ్మ, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## పిన్న వయస్సులో తొలి ప్రయత్నంలో
# గ్రూప్ ఒన్ అధికారిగా సాధించిన యువ విద్యార్థిని

- చదువులో... గ్రూపు ఒన్ సాధనలో ముందు
- నో కోచింగ్...12 నుండి 14గంటల సాధన
- తదుపరి కలెక్టర్ కావడమే లక్ష్యం ...జువేరియా

**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 4:-** పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునీ ముఖ్యంగా ఉన్నత అధికారి కావాలంటే ఎంతో శ్రమపడాలి లక్ష్యం, పట్టుదల, ఏకాగ్రతతో ముందుకు సాగినప్పుడే ఏదైనా సాధించవచ్చని పిన్న వయసులో తొలి ప్రయత్నంలో యువ విద్యార్థిని గ్రూపు ఒన్ అధికారిగా ఎంపికయ్యారు. డిగ్రీ పూర్తి కాగానే 2024లో గ్రూప్-1 నోటిఫికేషన్ రాగా దానికి దరఖాస్తు చేసుకోని సొంతంగా సిద్ధమై మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించి తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచారు. ఇష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చని నిరూపించింది. అనుకున్న లక్ష్యాన్ని చేరేందుకు పట్టుదలతో ముందుకు సాగాలని విద్యార్థులకు జువేరియా సూచించారు. భవిష్యత్తులో కలెక్టర్ అయి పేద ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డకు చెందిన బిఆర్ఎస్ నాయకులు, పోస్టు గ్రాడ్యుయేట్ అయిన ఎండి.మౌజంఅలీ, గ్రాడ్యుయేట్ అయిన అమీనాబి రెండవ కుమార్తె జువేరియా ఇటీవల ప్రకటించిన గ్రూప్ ఒన్ ఫలితాల్లో 465.5 మార్కులతో మల్టీ జోన్-2లో 162వ ర్యాంకు, బీసీ-ఈ కేటగిరిలో ఆరో ర్యాంకు సాధించారు. కార్పొరేట్ స్కూల్స్ లో కాకుండా సాధారణ విద్యాసంస్థల్లో చదువుకున్న జువేరియా గ్రూపు ఒన్ లో రాణించడం గమనించదగ్గ విషయం. పట్టణ బంగారుగడ్డలో కైరలి స్కూల్‌లో ఒకటి నుండి 7వతరగతి, చైతన్యనగర్‌లోని ఆదిత్య స్కూల్‌లో 8నుండి ఎస్ఎస్సి చదీవి 10జీపీఏ సాధించారు. కేఎల్ఎన్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ విభాగంలో 989మార్కులు సాధించి టాప్ ర్యాంకర్‌గా నిలిచారు. ఆమె సాధించిన మార్కులకు గాను 2020-23లో కేంద్ర ప్రభుత్వం నుండి సంవత్సరానికి రూ.1లక్ష చొప్పున మూడు సంవత్సరాల డిగ్రీ పూర్తయ్యేవరకు రూ.3లక్షలు మెరిట్ స్కాలర్‌షిప్ పొందారు. 2023లో హైద్రాబాద్ కోఠి ఉమెన్స్ కళాశాలలో బీఎస్సీ (మ్యాథ్స్,స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్) పూర్తి చేసుకోని అత్యుత్తమ ఫలితాలు సాధించి యుజీసీ ఛైర్మన్ జగదీష్ కుమార్ చేతుల మీదుగా



గోల్డ్‌మెడల్ పొందారు. 2024లో గ్రూప్-1 నోటిఫికేషన్ పడగా దరఖాస్తు చేసుకోని ప్రిపేర్ అయింది. మౌజం అలీ మొదటి కుమార్తె సుమయ్య పర్వీన్ ఇంటర్మీడియట్ పూర్తి కాగానే టీటీసీ ద్వారా డీఎస్సీ రాసి ఉర్దూ మీడియంలో జిల్లా మొదటి ర్యాంకు సాధించి ప్రస్తుతం కోదాడ ఉర్దూ మీడియం పాఠశాలలో ఎస్‌జీటీగా పనిచేస్తున్నారు.సొంతంగానే పరీక్షకు సిద్ధం గ్రూప్స్‌కు ప్రిపేర్ అయ్యే వారు ఆయా కోచింగ్ సెంటర్లలో సుదీర్ఘంగా కోచింగ్ తీసుకుంటారు. కాని జువేరియా ఎలాంటి కోచింగ్ తీసుకోకుండానే సొంతంగానే సిద్ధమై మొదటి ప్రయత్నంలోనే గ్రూప్-1 ఉద్యోగాన్ని సాధించారు. 465.5 మార్కులతో మల్టీజోన్‌లో 162వ ర్యాంకు, బీసీ-ఈ కేటగిరిలో 6వ ర్యాంకు సాధించారు. రోజుకు 12నుండి 14గంటలపాటు నిరంతరం చదవడం, ఇంట్లో కూర్చొనే చోట హాల్‌లో, బెడ్‌రూమ్‌లో, కిచెన్‌లో తమకు అవసర మెటీరియల్‌ను చాట్లు తయారు చేసుకోని బెడ్ రూం, డ్రాయింగ్ రూం గోడలకు అంటించి నిత్యం చూస్తు ఉండేది. కూర్చున్న, నిలచి ఉన్న ఆ చాట్‌లను చూసుకోని అందులో ఉన్న విషయాలను ఒకటికి రెండుసార్లు నెమరు వేసుకునేది. దీనికి తోడు యూట్యూబ్, నెట్ ద్వారా అవసరమైన సమాచారాన్ని సేకరించుకోని సిద్ధమయ్యారు. మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించి గ్రూప్-1 యువ అధికారిగా నిలిచారు.తదుపరి లక్ష్యం కలెక్టర్ కావడం...చిన్నప్పటి నుండే కలెక్టర్ కావాలని ఉందని జువేరియ అన్నారు.గ్రూప్-1 సాధించడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు.ముఖ్యంగా చదవాలనే తపన, ఇష్టం, పట్టుదల గ్రూప్-1 సాధించేందుకు ఎంతో ఉపయోగపడిందన్నారు. డిగ్రీ పూర్తయ్యే వరకు గ్రూప్స్ రాస్తానని అనుకోలేదన్నారు. డిగ్రీ పూర్తికాగానే నోటిఫికేషన్ రాగానే దరఖాస్తు చేసుకున్నానని వెంటనే దానికి అవసర మెటీరియల్‌ను యూట్యూబ్, నెట్ ద్వారా సేకరించుకున్నాను. ఆయా మెటీరియల్స్‌ను హైద్రాబాద్ నుంచి తెప్పించుకోని రోజుకు 12నుంచి 14 గంటలు చదివానన్నారు. కలెక్టర్ అయి పేద ప్రజలకు సేవలు అందిస్తానన్నారు.నా విజయం వెనుక నా తల్లింద్రుల ప్రోత్సాహం ఉందన్నారు.





# 27వ వార్డులో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి



**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 4:-** మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్ 27వ వార్డు రేషన్ షాప్ నెంబర్ 40లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మిర్యాలగూడ కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు ఇన్చార్జి గొట్టిముక్కల లక్ష్మణ్, తెడ్ల కిరణ్ కుమార్, రాయపాటి వీటి, శ్రీనివాస్, భీముడు పాల్గొన్నారు.

# 3వ వార్డుల్లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన కాంగ్రెస్ వార్డు ఇంచార్జిలు

**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 4:-** మిర్యాలగూడ పట్టణం 23, 24, 39వ వార్డులలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం రేషన్ షాప్ లో ఆయా వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలు మొహమ్మద్ ఆరిఫ్, ఎం.అమృత రెడ్డి, చాంద్ సుల్తానా, కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా చైర్మన్ ఎంఎ.సలీం సన్న బియ్యం పంపిణి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన తెలంగాణ సిఎం ఎ.రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్లగొండ ఎంపి కుందూరు రఘువీర్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ కు వార్డ్ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. పేదలకు పథకం వరమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్లు ఇలియాస్, సుజాత శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు .





## కాంగ్రెస్ పాలనలో వెనుకటి

# దుర్భిక్షం : మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి



**నల్లగొండ నవభూమి :-** రాష్ట్రంలో 2014 కంటే ముందు ఉన్న దుర్భిక్షం మళ్లీ నెలకొన్నదని, కాంగ్రెస్ వచ్చింది కరువు తెచ్చిందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. నల్లగొండ బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డితో కలిసి శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కేసీఆర్ పాలనలో వ్యవసాయం స్వర్ణ యుగంలా ఉండేదన్నారు. 2017 నాటికి నల్లగొండ జిల్లా 40 లక్షల టన్నుల ధాన్యాన్ని అందించినట్లు చెప్పారు. వ్యవసాయం పండుగలా మార్చినట్లు, అప్పుడు నిత్యం సమీక్షలు పెడుతూ అనుక్షణం అప్రమత్తంగా ఉండి అన్నదాతలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని సమకూర్చినట్లు తెలిపారు.రైతులను నట్టేట ముంచుతున్న మంత్రులు దురదృష్టవశాత్తు కాంగ్రెస్ వచ్చిన తర్వాత జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నా సమీక్షలు లేవు, ఒరిగింది శూన్యం అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో రైతులు అరిగోస పడుతున్నారన్నారు. కాంగ్రెస్ పాలకులు అన్ని రంగాల్లో విఫలమైనట్లు తెలిపారు. రైతులు అన్ని విషయాల్లో మోసపోయినట్లు చెప్పారు. ఇప్పటివరకు 30 శాతం కూడా రుణమాఫీ జరుగలేదు. రైతు భరోసా లేదు. ధాన్యం కొనుగోళ్లు లేవు. బోనస్ లేదు. మొత్తంమీద రైతులు అప్పుల పాలైనట్లు చెప్పారు. మంత్రులు కమీషన్లు తింటూ దళారులకు అమ్ముడు పోయినట్లు దుయ్యబట్టారు. జిల్లాలో ధాన్యానికి మద్దతు ధర రావడం లేదని, తమ పాలనలో మిల్లర్ల వద్ద ఉండి పర్యవేక్షణ చేస్తూ మద్దతు ధర అందించినట్లు వెల్లడించారు. ఇప్పుడు మిల్లర్లు, దళారుల వద్ద కమీషన్లు తింటూ మంత్రులు రైతులను నట్టేట ముంచుతున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ కార్యకర్తల్లా అధికారులు జిల్లాలో ఎక్కడా ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదని జగదీశ్‌రెడ్డి అన్నారు. బోనస్ అంశం బోగస్ అయిందన్నారు. బోనస్ ఇవ్వకుండా ప్రభుత్వం మొండి చేయి చూపిందని విమర్శించారు. నల్లగొండలో ఓ మంత్రికి సోయి లేదని, ఎప్పుడు మైకంలో ఉంటాడని, రైతులంటే లెక్కేలేదని, కమీషన్ల దందాలో నిమగ్నమైనట్లు తెలిపారు. ఎవ్వరు ప్రశ్నిస్తే వారిపై కేసులు పెట్టి భయపెడుతున్నారని, తాము కేసులకు భయపడే వాళ్లం కాదన్నారు. ప్రజా సమస్యలు పట్టించుకోకుండా గాల్లో హెలికాప్టర్లలో తిరుగుతూ ఎంజాయ్ చేస్తున్నట్లు చెప్పారు. అధికారులు కూడా కాంగ్రెస్ కార్యకర్తల్లాగా మాట్లాడుతున్నారని, జిల్లా కలెక్టర్ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, అంతేగానీ కాంగ్రెస్ కార్యకర్తలాగా మాట్లాడొద్దని హితవు పలికారు. పోలీసులు కూడా అతి చేయొద్దని, చట్టం ప్రకారం నడుచుకోవాలన్నారు. బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడితే ఊరుకోమని హెచ్చరించారు. ఇప్పటికైనా ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించి రైతులను ఆదుకోవాలని పేర్కొన్నారు.

# 'గుట్ట' పెండింగ్ పనులు పూర్తయ్యేదెప్పుడో ?

**యాదగిరిగుట్ట, నవభూమి :-** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి దివ్యక్షేత్రంలో పెండింగ్‌లో ఉన్న పనులు ఇప్పట్లో పూర్తయ్యేలా లేవు. స్వామివారి దివ్యక్షేత్రాన్ని రూ.1,300 కోట్లతో రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ పునర్నిర్మించారు. ఆలయంతో పాటు పరిసరాల పనులు 90 శాతం పూర్తికాగా మిగతా 10 శాతం పనులు పెండింగ్‌లో ఉన్నాయి. కొండపైకి వెళ్లేందుకు ఎంట్రీ ఫ్లై ఓవర్ గండిచెరువు సుందరీకరణ, కొండకింద దేవస్థాన బస్టాండ్, దేవస్థానం ఆధ్వర్యంలో బస్సుల కొనుగోలు, పెద్దగుట్ట నుంచి కొండపైకి రోప్ వే, కొండకింద కల్యాణకట్ట వద్ద సీఆర్. రారా క్లాక్ రూమ్, రాయగిరి నుంచి కొండపై వరకు ఇజ్రాయెల్ సాంకేతితను జోడిస్తూ సౌండ్ సిస్టంతో కూడిన కెమెరాలు, మెట్లదారి నుంచి వచ్చే భక్తులను గుర్తించే వ్యవస్థను గత కేసీఆర్ ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇందుకోసం నిధులను సైతం కేటాయించింది. కొండపైన ప్రతి భక్తుడిని లెక్కగట్టేందుకు ఫ్లాప్ బారియర్స్ ఏర్పాటు చేసినా దీనిని వాడుకలోని తీసుకురావడం లేదు. కొండపైన ఎలాంటి భవన నిర్మాణాలుండొద్దని, లక్ష మంది భక్తులు వచ్చినా ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఆలయాన్ని సువిశాలంగా తీర్చిదిద్దారు. భక్తులు రోజుకు 50 నుంచి 80 వేల మంది దర్శించుకుంటున్నారు. పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం విముఖత చూపుతోందని భక్తులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికి రూ.380 కోట్లు నిధులు పెండింగ్‌లో ఉండగా ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు. రాష్ట్ర బడ్జెట్‌లో సైతం నిధుల కేటాయింపును విస్మరించింది.గండిచెరువులో తెప్పోత్సవం లేన్నట్టేనా? కాళేశ్వరం 10 ప్యాకేజీలో భాగంగా నిర్మిస్తున్న నృసింహస్వామి జలాశయం నుంచి డిస్ట్రిబ్యూటరీ కాల్వ ద్వారా గండి చెరువులోకి గోదావరి జలాలను నింపిన అప్పటి కేసీఆర్ సర్కార్ స్వామివారి తెప్పోత్సవం నిర్వహించాలని ప్రతిపాదించింది. భక్తులకు ఆధ్యాత్మికతో పాటు మానసిక ఉల్లాసం కలిగించేలా గండి చెరువు పరిసర ప్రాంతాన్ని అభివృద్ధి చేసింది. ఇందుకోసం వైటీడీఏ నిధుల కింద రూ.33.70 కోట్ల నిధులను కేటాయించింది. ఇందులో రూ.20.10 కోట్లతో గండిచెరువు పూడికతీత, రక్షణ గోడ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. సహజ సిద్ధమైన చెట్ల పందిళ్లు, బల్లలు, సైకిల్ ట్రాక్ నిర్మాణం చేపట్టారు. చెరువు చుట్టూ 2 నడక దారులు నిర్మించారు. భక్తులు కాలినడకన గండి చెరువు చుట్టూ తిరుగుతూ సేదతీరే వీలుగా నిర్మాణాలు సాగాయి. గండిచెరువు చుట్టూ 1,000 మీటర్ల పొడవు, 23 మీటర్ల వెడల్పులో లాండ్ స్కేపింగ్ గార్డెన్లు నిర్మిస్తుండగా పనులు దాదాపుగా పూర్తి కావొచ్చాయి.పూల మొక్కలు, దేవతావృక్షాలు, ఔషధ మొక్కలను నాటారు. చెరువు చుట్టూ పంచనారసింహుడి విగ్రహాలను అమర్చారు. దాదాపుగా పనులు పూర్తయినా మిగతా మరో 20 శాతం పనులు ఫెండింగ్‌లో ఉన్నాయి. తెప్పోత్సవానికి కావాల్సిన ఏర్పాట్లు పెండింగ్‌లో పెట్టారు. గత ప్రభుత్వం ప్రతిపాధించిన హైదరాబాద్‌లోని లుంబినీ పార్క్ తరహాలో గండిచెరువు ప్రవేశ ద్వారం వద్ద మ్యూజికల్ వాటర్ ఫౌంటేన్‌ను నిర్మించాల్సి ఉంది. మ్యూజికల్ జెట్ వస్తూ అధ్యాత్మికత ఉట్టిపడే విధంగా భక్తి సంగీతం భక్తులను ఆకట్టుకుంటుంది. పరిసర ప్రాంతాల్లో ఆర్నమెంటల్ లైటింగ్ సిస్టంను ఏర్పాటు చేయాల్సి ఉంది. గండి చెరువుకు వెళ్లేందుకు ఇప్పటికే రింగురోడ్డు పూర్తై అందుబాటులోకి వచ్చింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలోనే టెంపుల్ సిటీపై 250 డోనర్ కాటేజీలను నిర్మించాలని ప్రతిపాదించి ఇందుకు అనుగుణంగా లే అవుట్, విద్యుత్, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సౌకర్యాలను కల్పించారు. నిర్మాణాలకు డోనర్లు సైతం ముందుకువచ్చినా కాటేజీల నిర్మాణంపై ప్రస్తుత ప్రభుత్వం పెదవి విప్పడం లేదు.

